Washington State Department of
CHILDREN, YOUTH & FAMILIES

# స్క్రీనింగ్ కోసం నోటీసు మరియు సమ్మతి

**ఉద్దేశ్యము:** స్క్రీనింగ్ ప్రతిపాదించబడినప్పుడు తల్లి/తండ్రి(ల)కు ముందస్తు లిఖితపూర్వక నోటీసును అందించుట మరియు స్క్రీనింగ్ నిర్వహించుటకు తల్లిదండ్రుల సమ్మతినిపొందుట.

| చిన్నారి యొక్క పేరు: | పుట్టినతేదీ | ఫ్యామిలీ రిసోర్సెస్ కోఆర్డినేటర్ |
|---|---|---|
| | | |

**నోటీసుకు కారణము**

స్క్రీనింగ్ (గుర్తింపు) చర్యలను నిర్వహించడానికి ముందుగా ఒక సహేతుకమైన సమయము లోపున సరియైన విధంగా లిఖితపూర్వకమైన నోటీసును మీకు అందజేయడానికి ESIT కార్యక్రమము అవసరమై ఉంది. ఈ క్రింద సంతకం చేయడం ద్వారా మీరు ఈ చర్యల కొరకు మీరు తెలియజేసిన, లిఖిత పూర్వక సమ్మతిని ఇవ్వడానికి ఇది అవసరమవుతుంది. ESIT ప్రోగ్రాము క్రింద మదింపు/విశ్లేషణ కొరకు మీ చిన్నారి యొక్క అవసరాన్ని నిర్ధారించడం ఈ స్క్రీనింగ్ యొక్క ఉద్దేశ్యము. ఇది ఆ నోటీసు యొక్క మీ ప్రకటన.

*"సమ్మతి" అనగా; (1) సమ్మతి కోరబడిన చర్య (ల) కు సంబంధించిన మొత్తం సమాచారమూ మీ స్థానిక మాతృభాషలో లేదా సైగల భాష, బ్రెయిలీ, లేదా తగిన విధంగా మౌఖికమైన సమాచార వినిమయము యొక్క ఇతర రూపములో మీకు సంపూర్ణంగా తెలియజేయబడింది; (2) సమ్మతి కోరబడిన చర్య (ల) ను చేపట్టడానికి మీరు అర్థం చేసుకొని మరియు లిఖితపూర్వకంగా అంగీకరిస్తున్నారు ; (3) ఈ విషయాంశము క్రింది వాటిని వివరిస్తుంది చర్య (ల) ను వివరిస్తుంది మరియు విడుదల చేయాల్సియున్న ముందస్తు చర్యల రికార్డులను (ఏవైనా ఉంటే) మరియు ఎవరికి అవి విడుదల చేయబడతాయి అని జాబితా చేస్తుంది; మరియు (4) మీరు సమ్మతిని ఇవ్వడమనేది స్వచ్ఛందము మరియు ఏ సమయములోనైనా లిఖితపూర్వకంగా దానిని పునరుద్ధరించుకోవచ్చు.* మీరు సమ్మతిని గనక పునరుద్ధరిస్తే, అది తిరిగి వాపసు తీసుకోబడదు6 (అది, సమ్మతిని పునరుద్ధరించక ముందు చేయబడిన చర్యకు వర్తించదు).

**ప్రతిపాదించిన చర్య**

మీ చిన్నారి ఈ క్రింది వాటిలో ఒకటి లేదా ఎక్కువ అభివృద్ధి అంశాలలో స్క్రీనింగ్ (పరిశీలన) చేయబడతారు: తెలిసిన జ్ఞానము, స్థూల చలన, తేలిక చలన, సమాచార వినిమయము, సామాజిక-భావోద్వేగ, ఆచరణీయ, కనుచూపు, మరియు వినికిడి. ESIT ప్రోగ్రాము క్రింద మదింపు/విశ్లేషణ చేయవలసిన అవసరాన్ని నిర్ధారించుకోవడానికి స్క్రీనింగ్ ఫలితాలు ఉపయోగించుకోబడతాయి. అయినప్పటికీ, స్క్రీనింగ్ ప్రక్రియ సందర్భంగా ఏ సమయములోనైనా ఒక మదింపు కోసం మీరు అభ్యర్థించి, సమ్మతిని ఇచ్చినట్లయితే, మీ చిన్నారికి అంగవైకల్యము ఉన్నట్లు అనుమానము లేనప్పటికీ కూడా మదింపు నిర్వహించబడుతుంది. స్క్రీనింగ్ (గుర్తించుట) లో పొందబడిన ఫలితాలు మరియు సమాచారము ఎప్పటికీ గోప్యంగానే ఉంచబడతాయి.

**వివరణ**

స్క్రీనింగ్ ఏ విధంగా నిర్వర్తించబడుతుంది అనేది మీ చిన్నారి యొక్క అవసరాలను బట్టి ఆధారపడి ఉంటుంది . అందులో వైద్యపరమైన/అభివృద్ధిపరమైన రికార్డుల యొక్క సమీక్ష, చిన్నారి గురించిన గమనిక, మరియు/లేదా ఔపచారిక మరియు అనౌపచారిక అభివృద్ధికర స్క్రీనింగ్ సాధనాలను ఉపయోగించడం చేరి ఉంటాయి. స్క్రీనింగ్ నిర్వర్తించు వ్యక్తి ఈ పద్ధతులు మరియు ఫలితాల గురించి మీతో మాట్లాడతారు.

**సమయ వ్యవధులు**

మీ చిన్నారికి ఒక మదింపు/విశ్లేషణ అవసరమని ఒక నిర్ధారణకు వచ్చినట్లయితే, అట్టి మదింపు/విశ్లేషణ మరియు ఒక వ్యక్తిగతీకృత కుటుంబ సేవా ప్రణాళిక (IFSP) యొక్క తయారీని చేయడం మీ చిన్నారిని ESIT ప్రోగ్రాముకు చేర్చిన 45 రోజుల లోగా పూర్తి చేయాల్సి ఉంటుంది. ఒకవేళ మీ కుటుంబమునకు 45 రోజులకు మించి అదనపు సమయము అవసరమైతే, మీరు ఆ విషయాన్ని మీ ఫ్యామిలీ రిసోర్స్ కోఆర్డినేటరుకు తెలియజేయడం ముఖ్యము.

*మీ చిన్నారి ESIT ప్రోగ్రాముకు పంపించబడిన తేదీ:* ____________

**తెలియజేత మరియు సమ్మతి యొక్క ప్రకటన**

నేను IDEA (శిశువులు మరియు చిన్నారుల కొరకు ముందస్తు మద్దతు కార్యక్రమము, దివ్యాంగుల విద్యా చట్టముతో వ్యక్తులు (IDEA) భాగము C (IDEA) భాగము C పద్ధతుల సంబంధిత రక్షణలు [తల్లిదండ్రుల హక్కులు]) క్రింద ఈ నోటీసుతో పాటుగా నా హక్కులు మరియు పద్ధతుల సంబంధిత రక్షణలు నకలును అందుకున్నాను. ________________________________________

తల్లి/తండ్రి హస్తాక్షరాలు

ఈ హక్కులు నాకు వివరించబడినాయి మరియు వాటిని నేను అర్థం చేసుకున్నాను. నా సమ్మతి స్వచ్ఛందము మరియు ఈ ఫారముపై సంతకము చేసిన తర్వాత సైతమూ, నా చిన్నారి స్క్రీనింగ్ చేయబడకుండా ఏ సమయములోనైనా ఉపసంహరించుకోవచ్చునని నేను అర్థం చేసుకున్నాను. నా చిన్నారి స్క్రీనింగ్

చేయబడకూడదని నేను ఎంచుకున్నట్లయితే, నా చిన్నారికి స్క్రీనింగ్ జరగదని నేను అర్థం చేసుకున్నాను. స్క్రీనింగ్ ప్రక్రియ జరుగు సమయములో ఎప్పుడైనా మా చిన్నారి యొక్క మదింపు కోసం నేను అడగవచ్చుననీ, అప్పుడు మదింపు నిర్వహించబడుతుందనీ నేను అర్థం చేసుకున్నాను.

<table>
<tr><td colspan="2">☐ నేను ☐ పైన కనబరచిన చర్య (లు) నిర్వహించడానికి ESIT ప్రోగ్రాముకు నా తెలియజేత సమ్మతిని ఇస్తున్నాను /ఇవ్వడం లేదు.</td></tr>
<tr><td colspan="2">తల్లి/తండ్రి (ల) పేరు ముద్రించండి</td></tr>
<tr><td>తల్లి/తండ్రి (ల) సంతకము</td><td>తేదీ</td></tr>
</table>

ఫిబ్రవరి 2012

| **పేరు/ హోదా/ సంస్థ చే అందుకోబడినది** | **తేదీ** |
|---|---|
| | |

జతచేయబడినవి; శిశువులు మరియు చిన్నారుల కొరకు ముందస్తు మద్దతు కార్యక్రమము, దివ్యాంగుల విద్యా చట్టముతో వ్యక్తులు (IDEA) భాగము C పద్ధతుల సంబంధిత రక్షణలు {తల్లిదండ్రుల హక్కులు])

గమనిక: తల్లిదండ్రులు ఈ ఫారము యొక్క ఒక నకలును అందుకుంటారు మరియు సంతకం చేయబడిన ఒక నకలును చిన్నారి యొక్క ముందస్తు చర్యల రికార్డులో ఉంచాల్సి ఉంటుంది.

ఫిబ్రవరి 2012